క్లుప్తంగా

18న మునుగోడు సంత వేలం

మునుగోడు : మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే కూరగాయల సంత వేలం ఈ నెల 18న నిర్వహించనున్నట్లు ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంత లీజు ఈ నెల 25 నుంచి 2026 మార్చి వరకు ఉంటుందని, వేలం పాడేందుకు ఆసక్తికలిగిన వ్యక్తులు ఈనెల 17వ తేదీ సాయంత్రం లోపు మునుగోడు పంచాయతీ పేరుమీద రూ.40వేలు డీడీ తీసి వేలంలో పాల్గొనాలని పేర్కొన్నారు.

హిందీ భాషా దినోత్సవం



హిందీ భాషా దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

చిట్యాల : పట్టణంలోని పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్‌లో హిందీ భాషా దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల హెచ్ఎం బి.సుశీల మాట్లాడుతూ భారతీయులను జాగృతం చేసేన హిందీ భాషను జాతీయ భాషగా గుర్తించి ప్రతియేటా సెప్టెంబర్ 14న హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వహించుకున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన హిందీ అభ్యసన సామగ్రి పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలుక రాజు శ్రీనివాస్, వి.పద్మజ, డాక్టర్ కోణం శ్రీనివాస్, జి.ఇందిరా, ఎన్.సైదులు, సిహెచ్.ప్రసన్న, జె.శైలజ, జి.మంజుల, ఎండీ.సాదిక్, ఎం.జానకి, సరళ, కుసుమ పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి



సూచనలు చేస్తున్న పూర్ణ శ్రీకాంత్

నకిరేకల్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని యువ వికాస్ ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ పూర్ణ శ్రీకాంత్ అన్నారు. నకిరేకల్‌లోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం యువ వికాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఆ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం కొడాటి రాములు, ఆ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పాపిరెడ్డి, కార్యదర్శి ఎన్. సూర్యచంద్రరావు, జిల్లా చైర్మన్ శంభులింగారెడ్డి, ప్రతినిధులు డి.సూర్యనారాయణ, వెంకటేశ్వర్లరావు, దుస్స సత్యనారాయణ, సంతోష్, బేబీది యాదయ్య పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న వీరారెడ్డి

నల్లగొండ టౌన్: రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండలో సోమవారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా పెంజర్ల సైదులు, కార్యదర్శిగా సిహెచ్ లక్ష్మీనారాయణ, కోశాధికారిగా భీమగాని గణేష్, ఉపాధ్యక్షులుగా మల్లు గౌతమ్ రెడ్డి, ఆడంకి నరసింహ, నాగటి జోసెఫ్, సహాయ కార్యదర్శులుగా పి. రాములు, వేముల వెంకటేష్, శంకర్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా అదిమల్ల సుధీర్‌లు ఎన్నికయ్యారు. సమావేశంలో . ఫెడరేషన్ జిల్లా జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ, పోలె సత్యనారాయణ, జాల మారయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన నాగం వర్షిత్‌రెడ్డి



గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కలెక్టరేట్ వద్ద సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వర్షిత్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట బీజేపీ నాయకులు పకీరు మోహన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, బొజ్జ నాగరాజు, మిర్యాల వెంకటేశం, పోతెపాక లింగస్వామి, గడ్డం మహేష్ తదితరులు ఉన్నారు.

ఎరువు తయారీ ఏదీ!

- డంపింగ్ యార్డుల్లో నిరుపయోగంగా సెగ్రిగేషన్ షెడ్లు
- వేరు చేయకుండానే చెత్తకు నిప్పు
- ఇబ్బందులు పడుతున్న రైతులు



నకిరేకల్ : డంపింగ్ యార్డులో నిరుపయోగంగా ఉన్న ఎరువుల తయారీ షెడ్డు

నకిరేకల్ : నకిరేకల్ మున్సిపాలిటీలోని చెత్తా చెదారాన్ని, వ్యర్థాలను తరలించేందుకు ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులో ఎరువుల తయారీ కేంద్రం నిరుపయోగంగా దర్శనమిస్తుంది. నకిరేకల్ మండలంలోని నోముల- నెల్లిబండ శివారులో ఎనిమిది ఎకరాల ప్రభుత్వ భూమిని తీసుకుని నకిరేకల్ మున్సిపాలిటీలోని చెత్తాచెదారం, ఇతర వ్యర్థ పదార్థాలను వేయడం కోసం డంపింగ్ యార్డు ఏర్పాటు చేశారు. ఇక్కడ సేంద్రియ ఎరువుల తయారీ, వనరుల సేకరణ కోసం రెండు షెడ్లు నిర్మించారు. ఈ రెండు షెడ్లల్లో పాత బట్టలు గుడ్డలు , పాత చెప్పులు, బ్యాగులు, ప్లాస్టిక్ సీసాలు, ఇతర వ్యర్థాలు, కంపోస్ట్ ఎరువులనే వేరు వేరుగా చేయడంలో ప్రత్యేకంగా సంపేలను నిర్మించారు. అయిన సేంద్రియ ఎరువుల తయారీ చేయడం లేదు. చెత్తను వ్యర్థాలను వేరు చేయడం లేదు. పట్టణం నుంచి వాహనాల్లో తెచ్చిన చెత్తాచెదారం, వ్యర్థాలను కుప్పలు, కుప్పలుగా పోసి నిప్పుపెడుతున్నారే తప్ప, ఎరువు తయారీ, సెగ్రిగేషన్ చేయడం లేదు. దీంతో ఆ రెండు షెడ్లు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.

దెబ్బతింటున్న పొలాలు

ఈ డంపింగ్ యార్డులో ప్రతి రోజూ చెత్తకు నిప్పు పెడుతుండటంతో పాగతో పంట పొలాలు దెబ్బతినడంతో పాటు, పశుగ్రాసం కూడా కాలిబ్బడి అవుతోందని రైతులు వాపోతున్నారు. ఈ దారి గుండా వెళ్లలన్న ఇబ్బందులు పడుతున్నారు. వాటిని వేరు చేయకుండా కుప్పలకు నిప్పు పెట్టడంతో పొగ కమ్ముకుని చుట్టు పక్కల రైతుల పొలాల్లోకి వ్యాపిస్తున్నాయి. వేసవిలో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించి చుట్టుపక్కల రైతుల వ్యవసాయ భూముల్లో ఉన్న పైపులైను కాలిపోయిన సంఘటనలు ఉన్నాయి. నకిరేకల్ మండలం నెల్లిబండ- నోముల శివారులో ఉన్న ఈ డంపింగ్ యార్డు దారి వెంట ఉండడంతో ఆ రెండు గ్రామాల రైతులు తమ తమ వ్యవసాయ భూముల దగ్గరకు వెళ్లాలంటే మంటలు పొగతో ఊపిరి బిగపట్టుకుని వెలుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



నెల్లిబండ- నోముల శివారులో మధ్యలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులో ప్రతి నిత్యం ఇబ్బందులు పడుతున్నాం. దారి గుండా పొగ వ్యాప్తితో ఊపిరి బిగ పట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. మా పంట పొలాలు ఈ డంపింగ్ యార్డు వెంటే ఉన్నాయి. దీనిలో మంటలు వ్యాపించి మా వ్యవసాయ భూముల్లోకి వ్యాపిస్తున్నాయి. ప్రతి ఏటా వేసవిలో మా భూమిలోకి మంటలు వ్యాపించి మోటార్, పైపులు కాలిపోతున్నాయి.

– యానాల వెంకటరెడ్డి, రైతు, నెల్లిబండ

ఇంజనీర్ల నైపుణ్యం అభినందనీయం



నల్లగొండ టూ టౌన్ : ఇంజనీర్లను సన్మానిస్తున్న క్రెడాయ్ ప్రతినిధులు



నకిరేకల్ : ఇంజనీర్లను సన్మానిస్తున్న వాసవిక్లబ్ సభ్యులు

నల్లగొండ టూటౌన్: ఆనాటి ఇంజనీర్ల నైపుణ్యంతో కట్టిన ప్రాజెక్టులు, భవనాలు నేటి తరానికి ఆదర్శనీయమని క్రెడాయ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బండారు ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా క్రెడాయ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించి పలువురు ఇంజనీర్లను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమాజంలో ఇంజనీర్లది కీలక పాత్ర అని తెలిపారు. అనంతరం పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఏఈ మనోహర్, మున్సిపల్ ఏఈ దిలీప్ బార్గవ్, ఇంజనీర్లు ఎం. రామారావు, మల్లికార్జున్, ఆవుల శ్రీనివాస్, వృధ్వీ, బొడ్డుపల్లి సతీష్, అలుగుపల్లి వేణుగోపాల్, సాయి, నరసింహలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆముంది రాజలింగం, దూదిపాల వెంకటరెడ్డి, సముద్రాల శ్రీనివాస్‌రావు, మధుసూదన్‌రెడ్డి, వంగాల అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్‌లోని వాసవి క్లబ్, కపుల్స్ క్లబ్, వాసవి వనితా క్లబ్, లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీరాజ్ డీఈ కొండయ్య, ఏఈ సంపత్, మున్సిపల్ ఏఈ గౌతంలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ క్లబ్ వీసీసీ దేవరకొండ సత్యనారాయణ, జోన్ చైర్మన్ గుండా నరేందర్, ఆయా క్లబ్‌ల అధ్యక్షుడు తేలుకుంట్ల రాజు, కందగట్ల శ్వేత, ప్రతినిధులు కందగట్ల బాలాజీ, కోండెట్టి శైలజ, శ్రీకాకోళ్ల వెంకన్న, బ్రహ్మదేవర వేణు ఆయా లయన్స్ క్లబ్‌ల అధ్యక్షుడు, సతీష్, ప్రతినిధులు సూర్యచంద్రరావు, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే



నార్కట్‌పల్లి : స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

కేతేపల్లి : భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముడిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా కేతేపల్లి మండలంలోని కాసనగోడులో తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అమరులైన పసునూరి వెంకట్ రెడ్డి స్మారక స్థూపం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు, మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, నాయకులు పాల్గొన్నారు.

వార్షికోత్సవ సభకు భారీగా తరలిరావాలి

మునుగోడు : ఈ నెల 17న నల్లగొండలో నిర్వహించే తెలంగాణ సాయుధపోరాట వారోత్సవాల ముగింపు సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం కోరారు. సోమవారం మునుగోడు సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, నాయకులు మిర్యాల భరత్ కుమార్, యాసరాని శ్రీను, వేముల లింగస్వామి, కొంక రాజయ్య, బొడ్డుపల్లి నరేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ రైతాంగ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదే

నార్కట్‌పల్లి : వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదేనని సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్న అన్నారు. ఆయన సోమవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా నార్కట్‌పల్లి నుంచి షాపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాయుధ పోరాట అమరవీరులు నిమ్మగోటి అర్వపల్లి స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకు ముందు శాఖ కార్యదర్శి కట్ట రామచంద్రం అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చెరుకు పెద్దులు , కొప్పు క్రాంతి, కుమ్మరి శంకర్, దండు రవి, ఆమనగంటి బలయ్య, గాలి నరసింహ, బొల్లెద్దు సైదులు, దండు శంకరయ్య, దండు నాగరాజు, మాడగొని సైదులు, మహమూద్, కృష్ణ, యాదగిరి రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ వైఖరిని తిప్పి కొట్టాలి

నల్లగొండ టౌన్ : బీజేపీ, బీఆర్ఎస్ వైఖరిని తిప్పికొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యలు పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో నల్లగొండలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఎలమంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు పైల యాదయ్య, నాగరాజు, గోపయ్య, పిచ్చయ్య, జానయ్య, రాము, లక్ష్మణ్, పులిన్న, రుద్రాక్షి ఏసు, రుద్రాక్ష శీను, పరమేష్, ముత్తయ్య ఉన్నారు.

చేయూత పింఛన్లు పెంచాలని ధర్నా



నకిరేకల్ : తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు, పింఛన్‌దారులు



మునుగోడు : తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రామగిరి(నల్లగొండ): చేయూత పింఛన్లు పెంచుతామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం నల్ల గొండ తహసీల్దార్ కార్యాలయాన్ని పింఛన్‌దారులతో పలు సంఘాల ఆధ్వర్యంలో ముట్టడించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెరిక శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కమలమ్మ, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు వెంకన్న మాదిగ, వీహెచ్‌పీఎస్ జిల్లా నాయకులు జలందర్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మత్స్యగిరి, నాగయ్య, నరేష్ చారి, నగేష్, విజయ్, నర్సింహా, ఐదయ్య, పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

నకిరేకల్ : గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లను పెంచాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ యాదగిరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఐరిగి శ్రీశైలం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు గాదె రాజు, సంఘం నాయకులు వంటిపాక వెంకన్న, అంజి, అంబేద్కర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

చిట్యాల : సామాజిక పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పింఛన్‌దారులు చిట్యాల తహసీల్దార్ కార్యాలయాన్ని సోమవారం ముట్టడించారు. అనంతరం తహసీల్దార్ క్రిష్ణ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా కోశాధికారి తుమ్మల లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు చిల్లగాని యాదయ్య, జిల్లా నాయకులు వేలుపల్లి మధు, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు నోముల పురుషోత్తం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి క్రిష్ణ, ప్రధానకార్యదర్శి కల్లెట్ క్రిష్ణ, నాయకులు పాల్గొన్నారు.

మర్రిగూడ : ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేయూత పింఛన్లను పెంచాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. చేయూత పింఛన్లను పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం పింఛన్‌దారులతో కలిసి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి అనంతరం తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా తిరుమలేష్, వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు రాములు, నాయకులు బుడ్డ కుంట్ల రమేష్, పోలె శంకర్, మైలారపు రాజమాదిగ, యాదాల శివకుమార్, జంగయ్య ఉన్నారు.

మునుగోడు : ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పెంపొందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేడి శంకర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు పందుల అంజిలేలు, నాయకులు దుబ్బ భాస్కర్, బోయపల్లి యాదయ్య, పందుల లక్ష్మణ్, పరమేష్, వికలాంగులు సత్యనారాయణ, వృద్ధులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి శ్రీను మాట్లాడారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ అల్బర్ట్ ప్రాంక్లిన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రత్నం ఎల్లయ్య, దాసరి ప్రవీణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పాలెం వాసికి ఎన్టీఆర్ అవార్డు



ఎన్టీఆర్ అవార్డు అందుకుంటున్న జనార్దన్

నకిరేకల్ : మండలంలోని పాలెం గ్రామానికి చెందిన మాజీ సైనికుడు, మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ బెల్లి జనార్దన్ ఎన్టీఆర్ నేషనల్ -2025 అవార్డు అందుకున్నారు. ఆయన సమాజానికి చేస్తున్న సేవలను స్వకంబాల శివలీల ఫౌండేషన్ గుర్తించి ఈ అవార్డును అందజేసినట్లు పేర్కొన్నారు. మదర్ సర్విస్ సొసైటీ డాక్టర్ మల్లాది ప్రసాద్ ఆధ్వర్యంలో ఏపీ లోని విజయవాడలో సినీ ప్రముఖుల చేతుల మీదుగా సోమవారం ఈ అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు.

లయన్స్ క్లబ్ ద్వారా ఉత్తమ సేవలు అందించాలి



ప్రమాణ స్వీకారం చేస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ నూతన కమిటీ సభ్యులు

కట్టంగూర్ : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించి అభివృద్ధి పథంలో నడవాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్‌మోహన్ అన్నారు. 2025-26 గాను నూతనంగా ఎన్నికైన లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. జిల్లా గవర్నర్ సమక్షంలో ఇన్‌స్టలేషన్ అధికారి, పాస్ట్ జిల్లా గవర్నర్ గోలి అమరేందర్‌రెడ్డి, ఇండక్షన్ అధికారి జిల్లా ఫస్ట్ వైస్ గవర్నర్ కేవీ ప్రసాద్‌లు నూతనంగా ఎన్నికైన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్, కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములుతో పాటు క్లబ్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షుడు చిక్కు శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కేబినెట్ ట్రెజరర్ గట్టుపల్లి అశోక్‌రెడ్డి, రీజన్ చైర్మన్ కొండ సతీష్, సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, జోన్ చైర్మన్లు బుడిగె శ్రీనివాస్, కొండపల్లి లక్ష్మారెడ్డి, జీఈటీ మెంబర్ ఎర్ర శంభులింగారెడ్డి, డిస్ట్రిక్ట్ ఛైర్ పర్సన్ సత్యనారాయణ డెంకల, దేవరకొండ శ్రీనివాస్, నకిరేకల్ లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కందాల పాపిరెడ్డి, నెమరుగొమ్ముల రాంమోహన్, అంజిరెడ్డి, పోగాగా దైర్మన్ రెడ్డిపల్లి సాగర్, ఉపాధ్యాయుడు కల్లూరి వెంకటేశ్వర్లు, జాయింట్ కార్యదర్శి బనపోజు వినోద్ మార్, కాలగౌరారం, నకిరేకల్ క్లబ్ అధ్యక్షుడు శేఖర్ బాబు, సతీష్, శ్రీనివాస్, కక్కిరేణి నవీన్ ఉన్నారు.

చెరువులు నింపాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే వేముల వీరేశంతో గ్రామస్తులు, రైతులు

చిట్యాల : మండలంలోని చెరువులు, కుంటలను పిలాయిపల్లి కాల్వ నీటితో నింపాలని కోరుతూ సోమవారం చిట్యాల మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు ఉంటికి వెంకటేశ్వరగౌడ్ ఆధ్వర్యంలో రైతులు నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరేపల్లి, పిట్టంపల్లి, బొంగోనిచెరువు, వెలిమినేడు గ్రామాల్లోని చెరువుల్లోకి నీరు రాకపోవడంతో ఈ వ్యవసాయ సీజన్‌లో సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వీరేశం ఐబీ ఈఈ, ఏఈలతో మాట్లాడి చెరువులను నింపేందుకుగాను తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంగోనిచెరువు, పిట్టంపల్లి గ్రామాల మాజీ సర్పంచ్‌లు సామిడి మోహన్‌రెడ్డి, నారగొని దుర్గయ్య, నాయకులు కొంపెల్లి వెంకటరెడ్డి, అందే రాములు, జనకుంట్ల నాగరాజు, అంతటి మల్లేష్, పాటి జంగారెడ్డి, లింగాల శ్రీధర్‌రెడ్డి, ఎనుగు బుచ్చిరెడ్డి, ధరూరి వెంకటయ్య, వరికుప్పల లక్ష్మయ్య, నరేందర్, సామిడి సాయికుమార్‌రెడ్డి, సుర్వంటి రాజమల్లారెడ్డి పాల్గొన్నారు.

పాత అలైన్‌మెంట్ ప్రకారం నిర్మాణం చేపట్టాలి



హెచ్ఎండీఏ కార్యాలయం వద్ద దామెరభీమనపల్లి రైతులు

మర్రిగూడ : పాత అలైన్‌మెంట్ ప్రకారం రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మండలంలోని దామెరభీమనపల్లికి చెందిన రైతులు సోమవారం హైదరాబాద్ హెచ్ఎండీఏ కార్యాలయంలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో చేసిన పాత అలైన్‌మెంట్ ద్వారా తమ భూములకు 5కిలోమీటర్ల దూరంలో ఉండేదని ప్రస్తుతం భూస్వాముల భూములను కాపాడేందుకు కొత్త అలైన్‌మెంట్ ఇవ్వడంతో చిన్నసన్నకారు రైతులు నష్టపోతున్నారని వాపోయారు. ప్రభుత్వం పునరాలోచన చేసి పాత అలైన్‌మెంట్ ప్రకారమే రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజనల్ రింగ్‌రోడ్డు భూబాధితులు ఉప్పు మహేష్, ఎద్ల నర్సింహ, రమేష్, ధనుంజయ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే మెరుగైన వైద్యం

మునుగోడు : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే పేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందుతుందని చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ అన్నారు. మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన జనగాం నాగరాజు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ఎల్ఓసీ దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.2.50లక్షల చెక్కు, ఆదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన కంభంపాటి సైదులుకు మంజూరైన రూ. 2 ఎల్ఓసీలను సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

దేశ భవిష్యత్ నిర్ణయించేది గురువులే



ఉత్తమ ఉపాధ్యాయులతో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ మంజుల, అధికారులు

కేతేపల్లి : దేశ భవిష్యత్తును నిర్ణయించేది గురువులేనని నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి అన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సోమవారం కేతేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో సన్మానించారు. అనంతరం చైర్మన్ మా ట్లాడుతూ ఉత్తమ భవిష్యత్తు పునాదులు వేసే గురువులందరూ ఉత్తములేనని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎ.రాజేంద్రప్రసాద్, ఎంఈఓ బి.శ్రీనివాసరావు, తహసీల్దార్ రమాదేవి, కేతేపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం వి.రమ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కె.వెంకటరెడ్డి, పి.జయసాగర్, యాకూబ్ అలీ, శంకరయ్య కోట వెంకటయ్య సీఆర్పీలు, కె.మహేందర్, సీహెచ్.మల్లయ్య, ఎల్డీసీ టి.హరికుమార్ పాల్గొన్నారు.

రైతులకు యూరియా తిప్పలు



యూరియా కోసం కేతేపల్లి పీఏసీఎస్ కేంద్రం వద్ద గుమికూడిన రైతులు

కేతేపల్లి : యూరియా కోసం రైతులకు తంటాలు తప్పడం లేదు. కేతేపల్లిలోని పీఏసీఎస్ కేంద్రానికి ఆదివారం రాత్రి మూడు లారీల్లో (1200 బస్తాల) యూరియా వచ్చింది. సమాచారం తెలుసుకున్న మండలంలోని అన్ని గ్రామాల నుంచి రైతులు సోమవారం ఉదయమే కేతేపల్లిలోని పీఏసీఎస్ కేంద్రం వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్నారు. బోకెస్లు ఐదేసి వరకు నిల్చున్న ఓపిక లేక వరుసలో ఆధార్ కార్డులు, పట్టాదారు పాసు పుస్తకాల జిరాక్స్‌లను పెట్టి నిరీక్షించారు. అధికారులు ఒక్కో రైతుకు పట్టాదారు పుస్తకానికి 2 బస్తాల చొప్పున పంపిణీ చేశారు. చాలా మంది రైతులు యూరియా బస్తాలు దొరకకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు. మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాల రైతు వేదికల ద్వారా యూరియా విక్రయాలు చేయాలని రైతులు కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

క్రీడా దుస్తులు అందజేత

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన గుంట్ల రామ్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు నరేందర్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డిలు సుమారు రూ.15వేల విలువ గల స్పోర్ట్స్ డ్రెస్‌లను సోమవారం ఆ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ స్కూల్ హెచ్ఎం శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్రోహ దినంగా పాటించాలి

కట్టంగూర్ : సెప్టెంబర్ 17ను తెలంగాణ విద్రోహ దినంగా పాటించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు గజ్జి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఈదులూరు గ్రామం బూరుగు అంజయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తలతో కలిసి కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బూరుగు సత్యనారాయణ, కొండి యాదగిరిరెడ్డి, వీరాంజనేయులు, ఉయ్యాల పాపయ్య, గజ్జ మల్లయ్య ఉన్నారు.

సీఐటీయూ మండల కన్వీనర్‌గా సుధాకర్

గట్టుప్పల్ : సీఐటీయూ మండల కన్వీనర్‌గా కర్నాటి సుధాకర్‌ను ఎన్నుకున్నారు. ఆదివారం నిర్వహించిన ఆ సంఘం మండల సర్వసభ్య సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ సమక్షంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఆయనతో పాటు కమిటీ సభ్యులుగా కర్నాటి రాము, బొబ్బల చంద్రయ్య, కుక్కునూరి నర్సింహ, విడం లలిత, భీమగాని భవాని, సీత జ్యోతితో పాటు కొంత మందిని ఎన్నుకున్నారు.

ఇంటి స్థలాలను పేదలకే ఇవ్వాలి

నాంపల్లి : పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలను వారికే ఇవ్వాలని సీపీఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. మండలంలోని గట్టు మల్లపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 6, 7లోని నాలుగు ఎకరాల భూమిని ఆయన సోమవారం పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు ఐరిగి వెంకటయ్య, మాజీ సర్పంచ్ ఐరిగి వెంకయ్య, మల్లిరెడ్డి దశరథరెడ్డి, ఐరిగి నరసింహ, లక్ష్మిదారు లు కూరపాటి నిరంజన్, ఐరిగి పెద్దులు, ఊటుకూరు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

చిట్యాల : సెప్టెంబర్ 17న భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పైల నర్సింహ కోరారు. చిట్యాల మున్సిపాలిటీలో సోమవారం నిర్వహించిన ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు చికిలంమెట్ల అశోక్, జయరామ్‌ రాముల్లు, మనస శ్రీనివాస్, కన్నే బోయిన మహాలింగం, పాల్గొన్నారు.

సోమయ్యకు నివాళి

కేతేపల్లి : మండలంలోని భీమారం గ్రామానికి చెందిన పురం సోమయ్య అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. మాజీ రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్‌తో పాటు, పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు సోమయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆ నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.